# గుణపాఠం

శ్రీ S. K. రాజేశ్వరీరాణి

“ఆ అమ్మాయి ఎవరో తెలుసా ?”

“తెలియదండి” బాధగా జవాబిచ్చాడు రామం. రిక్షాలో ఇద్దరు యువతులు పోతున్నారు. ఒకావిడ ముఖం అవుపడలేదు. రెండో ఆవిడ వీళ్ళనిచూడలేదు. రిక్షారివ్వున వెళ్ళిపోయింది దృష్టిపథంనుంచి.

నాగన్ నిట్టూర్చాడు...ఆ “రిక్షా వాడు పూజ చేసుకొన్నాడు. ఏమంటావు రామం ?”

రామం తిరుగామూలిగాడు ‘అవునండి’

‘ఏంరామం ఇలానిరుత్సాహంగావుండే వాళ్లని చూస్తే నాకెందుకో కడుపులో మంట బయలుదేరుతుంది. అన్నిటికీ ఇచ్చి పెట్టుకోవాలి, హుఁ” ... తనతో బాహాటంగా సినిమాకు రిక్షాలో బయలుదేరని అన్నపూర్ణని తల్చుకొనికూడా హుంకరించాడు.

“గుమాస్తాగాళ్ళకేం వుత్సాహంలెండి” రామం ఏదో ఒకమాటనాలని అన్నాడు.

నాగన్ రామంని ఎగాదిగా చూసాడు. “రామం! కాలేజీలోవున్నప్పుడు మనం ఎంత అల్లరి చేసేవాళ్లం? పదేళ్ళుగా ఇద్దరం చూడలేదనుకో. నువ్వు ఒక గుమాస్తా అయిందానికి నేను ఓ మేనేజర్ అయిందానికి...అండి, అంటూ ఏదో నిరుత్సాహంగా మాట్లాడుతున్నావు ... ఒక్కమారు కాలేజి తలపులు జ్ఞప్తికితెచ్చుకో రామం! అరవై ఏళ్ళముసలి వాడిలా మాట్లాడుతున్నావు; అబ్బ: ఇంట్లో ఆ అన్నపూర్ణ అలాగే దాపురించింది. ఈ వేదాంతం నాకిష్టంలేదు. పాపం, పుణ్యం అని అంతా. భ్రమ బ్రదర్ ! మరో జన్మవుందో లేదో తెల్సానీకు? మనవాళ్ళేదో రాసారు ... అది చదివి మరంతా రేపు ఏం జరుగుతుందో లేదా మరో సెకండుకేం జరుగుతుందో తెల్సుకోలేని...భయస్థులు భయపడి పోతున్నారు. ఛ్; బ్రతికినన్ని రోజులు జల్సాగాబ్రతకాలోయ్ ! ఇహ నన్ను అండి గిండి అన్నావంటే బావుండదు. ఇది ఆఖరిసారి చెపుతున్నా ... డబ్బుకావాలా: అడుగు మొహమాటము-సరే ... ఇహ నుంచి నీజీతం మూడొందలు...చాలా .... పిల్లలొచ్చిన కాలానికి మరో రెండు వందలు జాస్తిచేస్తాలే...రామం .. నువు కాలేజిరామం కావాలిరా...అవును ... మారిపో ... మారు ... మారిపోతానంటావా లేదా ! చెప్పు ... చెప్పు ....”

రామం నాగన్ నోరు మూసాడు “ఏమిటిరా...అవంతా కాలేజి చదివేటప్పుడు- నువ్వు నన్నిలాబలవంతంచేస్తే ఎలాగరా ...సరే .. అరవ్వాకు ... మారిపోతా!”

నాగన్ రామం భుజాలు ఆనందంగా ఊపాడు, మరి నా పేరు ...''

''శేష్ నాగం''

''ఆఁ...అలారా ... దారికి. ఇందాక రిక్షాలో ... ''

రామం గతుక్కుమన్నాడు, రాధ ఎవరితో పోతున్నది రిక్షాలో ... ఈ వూళ్లో స్నేహితులున్నారని చెప్పనేలేదే తనతో అదీను .. క్రొత్తవూరిది ..''

''తెల్సానీకు'' ... నాగన్ ఆత్రంగా అడిగాడు.

''కనుక్కొంటూరా'' రామం అదిరిపడి అన్నాడు.

నాగన్ నవ్వాడు ''ఇప్పుడేంది. కాలేజి టైమునుంచి నువుగా నాకు దేవుడివి. డబ్బు పిశాచానివి అప్పుడు. ఇప్పుడేమన్నా మా రావా !''

''జీతం పెంచావుగా ... చాల్లే ..''

''అలా కాదురా ... ఇదిగో ... రెండొందలు ...''

''నాగం!... నువ్వు నోరు మూసుకోంటావా లేదా ?''

నాగం నిట్టూర్చాడు ''ఓరి నీ ఇల్లు కూలా ! కాలేజిరామం అయ్యావా ; అది సరే కానీ ఆఫీసులోనా చెప్పులు నులమువాకు''

♦ ♦ ♦

''నన్ను క్షమించు అన్నపూర్ణా!''

''నన్ను క్షమించురాధా! సత్యాగ్రహంకూడా చేసాను. వారికీ కోరికవున్నట్టు మొదటనాకు తెలియదు. మా నాన్న డబ్బు, హోదాకు ఆశపడి నన్నిక్కడ ఇచ్చాడు. కానీ మా అత్తగారు వున్నంత వరకూ నన్ను కంటికి రెప్పలా చూసారు రాధా! పెండ్లి చేస్తే కొడుకు బాగుపడతాడని ఆశించిందామె. పెండ్లయి నేనొచ్చాను. ఆయన ఆటలు మితిమీరిపోయినవి. కొత్తలో జంకేదాన్ని, మాట్లాడకుండా వుంటే అలానే వెళ్ళిపోయేవారు. ఆ తర్వాత కొద్దికొద్దిగా కోపంచేసుకొన్నట్లభినయించేదాన్ని. ఫలితంలేదు, ఛీ అని వదిలేశాను. అందమైన భర్త, ఐశ్వర్యవంతురాల్ని. నేను స్వర్గభోగం అనుభవిస్తున్నానని అనుకోవచ్చు అందరూ! కారణం ఇది వారి మనసుకినాటిన స్త్రీతో కలవకుండా వుండిపోరని మాత్రం తెల్సుకొన్నాను. ఈ తడవ ఆయన కామాగ్నికి నువే బలి అవుతావనిమాత్రం అనుకోలేదు రాధా! అందుకేనిన్ను నన్ను చూడను చెప్పకుండా రావద్దని చెప్పాను. రాధా! నన్నేంచెయ్యమంటావు ?'' అన్నపూర్ణ దీనంగా అడిగింది. రాధ దీర్ఘనిట్టూర్పువదిలి అంది. 'వారు, మీవారు చిన్ననాటిస్నేహితులేనటఅక్కా! .. మొన్న మనం చందూలాల్ షాపుకు వెళ్ళివస్తుంటే వాళ్ళిద్దరూ చూసారుట. నువగుపడలేదట. నేనేమో వాళ్ళని గమనించలేదు. ఆయనకూడా చాలా లోగుట్టుమనిషి. అన్నపూర్ణా! డైరీలోచాలా బాధగా రాసుకొనివున్నారు. నాతో ఆయన ఒకమాదిరిగా వుంటున్నారు. ఏమిటో కారణంఅనుకొన్నాను. చెప్పకుండా నీతో షాపింగుకు వచ్చానే అదనుకొన్నాను. కాని ఆయన చెప్పలేదు. లోలోపల బాధపడుతున్నాడు. గుచ్చి అడి

గితే నాతలరాత అన్నాడు. మళ్ళా ఆ ఉద్యోగమేమన్నా పోయిందేమోననుకొని అడిగితే "నువ్వు క్షేమంగా వున్నంతవరకు నాకుఉద్యోగానికి ఢోకాలేదులే" అన్నాడు, నామనసు చివుక్కుమంది. ఎప్పుడు విసుక్కోనివాడు. నేనంటే ప్రాణం ఇచ్చే ఆయన అలాఅన్నాడు అంటే ఏదో కారణముండాలి అనుకొన్నాను. అలా ఆయన వెళ్ళింతరువాత ఎందుకో ఆయన డైరీ చూడాలనిపించిచూశాను. "రాధా! నీ శీలం రక్షిస్తాను. కనీసం ఒక సోదరి శీలాన్నయినా రక్షిస్తాను." ఎందుకో అన్నపూర్ణ పిచ్చిగా నవ్వుతూ రాధ చెవిలో ఏదో రహస్యం చెప్పింది..

◆ ◆ ◆

"నాగం! ఇక్కడేవున్నావా?"

"ఏం? మనకు వేరే ప్రోగ్రాముంది భాయీ! డ్యాన్సర్ ఒకటివచ్చిందిలే, రేపుండదు. ఆఛాన్సు వాసన్నుతీసుకోమన్నాను.

రామం వులికిపడ్డాడు. నాగంని ఉద్ధరించాలని అతన్ని ఆ వీధినుండి మలుపు తప్పించాలని రాధ చెప్పిన పథకం విని ఆనందించాడు, రామం. ఆపథకం అన్నపూర్ణ చెప్పిందే రాధకు. వానికథ అడ్డం తిరిగినందుకు రామం అదిరిపడ్డాడు.

"నాగం! వాసన్ మీఇంటికి వెళ్ళిపోయాడు?"

"ఏం? పిట్ట గూట్లోనేవుందిలే చూసే వచ్చాను; అదే చీర ...."

"నాగం!" రామం మాట్లాడలేక పోయాడు. నాగం అర్థంకాక నిలపడ్డాడు.

"నాగం! త్వరగా ఇల్లుచేరు" రామం మరి మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

నాగన్ ఆశ్చర్యంగా ఇంటికొచ్చాడు. అప్పుడే తలా, బట్టలూ నలిగి సవరించుకొంటూ విసవిసనడిచిపోతున్న వాసన్ని చూసాడు. వాసన్ నాగన్ని చూడలేదు. నాగన్ వాసన్ని పలకరించలేదు. నేరుగా లోనికొచ్చాడు. ఆ గదిలో "అన్నపూర్ణ "వెల్లకిలపడివుంది. గుండెల్లోగుచ్చుకొన్న .... పండ్లుకోసేకత్తి .... నెత్తురు కారుతోంది ... నాగన్ తల తిరిగిపోయింది, అన్నపూర్ణేగుచ్చుకొందా కత్తి"

అన్నపూర్ణలో . చలనంలేదు, నాగన్ విరుచుకొని పడ్డాడు క్రింద ... అన్నపూర్ణ అంటూ!



అన్ని నొప్పులకు
అమృతాంజనము